మీకోసం

కూకట్‌పల్లి జలమండలి అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జలమండలి పరిధిలో తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఏమున్నా సంబంధిత సెక్షన్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్లను నేరుగా లేదా ఫోన్‌లో కూడా సంప్రదించొచ్చు.

- అంబటి ప్రభాకరరావు, జనరల్ మేనేజర్, కూకట్‌పల్లి జలమండలి - 9989991064
- సబ్ డివిజన్-కూకట్‌పల్లి డీజీఎం తమ్మినేని నాగప్రియ - 9989996001
- కూకట్‌పల్లి మేనేజర్ మహ్మద్ అమీరుద్దీన్ - 9989991117
- భాగ్యనగర్ మేనేజర్ సీహెచ్ ప్రశాంతి - 9154866649
- వివేకానందనగర్ మేనేజర్ ఆర్.ప్రియాంక - 9154866653
- యల్లమ్మబండ మేనేజర్ కె.జాన్సీ - 9154866654
- సబ్ డివిజన్.. భరత్‌నగర్ డీజీఎం దువ్వూరి శిరీష - 7337349723
- మూసాపేట్ మేనేజర్ ఎస్.సలోమి - 7331185774
- భరత్‌నగర్ మేనేజర్ దువ్వూరి శిరీష - 7337349723
- మోతీనగర్ మేనేజర్ ఎస్.విలియం ప్రకాష్ - 9154866652
- గాయత్రినగర్ మేనేజర్ పారాస అన్వేత్ కుమార్ - 8790011922
- సబ్ డివిజన్.. కేపీహెచ్‌బీ డీజీఎం ఎండీ షంషేర్ - 9989992496
- బాలానగర్ మేనేజర్ రౌత్ అనిల్ కుమార్ - 9154866650
- కేపీహెచ్‌బీ మేనేజర్ పి.శ్రీకాంత్‌రెడ్డి - 9154297408
- బాలాజీనగర్ మేనేజర్ ఎం.వైష్ణవి - 9154866651
- హస్మత్‌పేట్ మేనేజర్ టి.తేజశ్వి - 9154297401

బస్తీ దవాఖానాల సమాచారం

బాలానగర్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం డివిజన్లలోని బస్తీ దవాఖానాలు, విధులు నిర్వహిస్తున్న వైద్యుల వివరాలు.

కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ (114)

4వ ఫేజ్ కమ్యూనిటీ హాల్, డా. వై.లతాదేవి - 9908282593
3వ ఫేజ్ మహిళామండలి బిల్డింగ్, డా.షేక్ నస్రీన్ సాహిబా - 9121665797

కైత్లాపూర్ బాలాజీనగర్ డివిజన్ (115)

డా. కిరణ్ - 9000475919

అల్లాపూర్ డివిజన్ (116)

రాజీవ్‌గాంధీనగర్, డా. కాగిత హరీష - 9908016647
రాజీవ్‌గాంధీనగర్, ఆర్‌కే సొసైటీ, డా.కిరణ్ చేతుల - 7032797471

మూసాపేట్ డివిజన్ (117)

పాండురంగానగర్, డా. హజీమాబేగం - 9989149531

పతేనగర్ డివిజన్ (118)

జింకల వాడ కమ్యూనిటీహాల్, డా. సునీల్ - 9494970325
ఇందిరాగాంధీపురం కమ్యూనిటీహాల్, డా. వాసవీ - 7207563661

ఓల్డుబోయినపల్లి డివిజన్ (119)

శాంతినికేతన్ కాలనీ, డా. ఎన్. మణిరామ్ దీప్తి, డా. - 9640296406

బాలానగర్ డివిజన్ (120)

దిల్‌కుష్‌నగర్, కమ్యూనిటీహాల్, డా. ప్రాచీ చౌహాన్ - 9100350055
బాలానగర్ ఫిరోజ్‌గూడా వార్డుఆఫీస్, డా. ఉత్తేజ్ - 9392079500

కూకట్‌పల్లి డివిజన్ (121)

బాగ్ అమీర్ కమ్యూనిటీహాలు, డా. డేవిడ్ రిచర్డ్ - 9701916862

హైదర్‌నగర్ డివిజన్ (123)

మహిళా మండలి బిల్డింగ్, డా. దివ్య - 8885647659

బాలానగర్ పోలీస్ స్టేషన్ సమాచారం

జి. హనుమంతారావు, బాలానగర్ ఏసీపీ -	9490617101
టి. నర్సింహ రాజు, సీఐ బాలానగర్ -	9490617114
బి. నాగిరెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ -	9490617130
సీహెచ్. రామ్‌నారాయణ, అడ్మిన్ ఎస్సై - (సెక్టార్ - 3, సెక్టార్ - 4 ఇన్‌చార్జి)	8919338941
డి. సుభాష్ - (సెక్టార్ -1 ఎస్సై)	8712568262
మహ్మద్ హాజీ మియా - (డిటెక్టివ్ సబ్ ఇన్‌స్పెక్టర్) - సెక్టార్ - 2 ఇన్‌చార్జి	8712663384
పెట్రోమొబైల్ -1 -	8333993416
పెట్రోమొబైల్ - 2 -	8333993417

● **సిబ్బంది**

ఏఎస్సైలు - 2, హెడ్‌కానిస్టేబుళ్లు - 8
కానిస్టేబుళ్లు - 8, లేడీ కానిస్టేబుళ్లు - 9

● **పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సెక్టార్ల వివరాలు**

సెక్టార్ - 1

బాలానగర్ విలేజ్, దాసరి బస్తీ, రాజూ కాలనీ, చరబండరాజూనగర్, కల్యాన్‌నగర్, సాయీనగర్, వినాయకనగర్, గీతానగర్, నవజీవన్‌నగర్, గడ్డిచేను, బీహెచ్‌ఈయల్ ఆర్‌అండ్‌డీ, ఫిరోజ్‌గూడ, అంతమ్మబస్తీ, ఫూల్‌బాగ్ కాలనీ, వాణీనగర్, హెచ్‌ఏఎల్ కాలనీ

సెక్టార్ - 2

నాగార్జునా కాలనీ, శోభనా కాలనీ, అక్షయ్‌ఎన్‌క్లేవ్, గౌతమీనగర్, ఓల్డుఎయిర్‌పోర్టు రోడ్డు, మాధవీనగర్, బాలానగర్ టీ జంక్షన్, నర్సాపూర్ ఎక్స్ రోడ్డు, కోమటిబస్తీ, సీఐటీ బాలానగర్, టీఐటీ బాలానగర్, ఏపీఐటీ బాలానగర్, ఎస్‌పీసీఐటీ బాలానగర్, ఐడీపీఎల్ హట్స్, అమృతానగర్ తండా, నైపర్ బాలానగర్, ఐడీఏ బాలానగర్, ఇందిరానగర్, చిత్తారమ్మబస్తీ.

సెక్టార్ - 3

ఐడీపీఎల్ కాలనీ, పద్మానగర్ ఫేజ్-1, బాల్‌రెడ్డినగర్, రామ్‌రెడ్డినగర్, పాపయ్యయాదవ్‌నగర్, ఎన్‌టీఆర్‌నగర్, ఐడీపీఎల్ కాలనీ,

సెక్టార్ - 4

అంబేడ్కర్‌నగర్, ఇందిరాగాంధీనగర్, ఆదర్శనగర్, సుమిత్రానగర్, సౌభాగ్యనగర్, ఏపీహెచ్‌బీకాలనీ, పట్వారి ఎన్‌క్లేవ్, గురుమూర్తినగర్, గిరినగర్ గుడెన్‌మెట్, గుడెన్‌మెట్ ఎక్స్ రోడ్డు, రంగారెడ్డినగర్, చెన్నారెడ్డినగర్, ఐడీఏ కూకట్‌పల్లి.

‘డబుల్’ ఇళ్ల పరిశీలన



డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలిస్తున్న సతీష్

దుండిగల్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌ను అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నియోజకవర్గంలోని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేదని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం బీజేపీ జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి, నిజాంపేట్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ నాయకులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బౌరంపేట్, గాగిల్లాపూర్, దుండిగల్-2లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తొమ్మిది సంవత్సరాల బీఆర్‌ఎస్ పరిపాలనలో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేయించలేదని, ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు అసమర్థత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.

ఇందిరమ్మ ఇళ్లపై ఆశలు

- అర్హుల జాబితాపై కొనసాగుతున్న ఇంటింటి సర్వే..
- ఇందిరమ్మ కమిటీలే కీలకమా?
- కూకట్‌పల్లి నియోజకవర్గంలో జాబితా ఎలా?

రేవంత్‌రెడ్డి సర్కారు హయాంలో సొంత ఇంటి కల నెరవేరబోతుందని పేదలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. 2025 సంవత్సరంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో కొన్ని రోజులుగా కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు ఇంటింటి సర్వే చేసి, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు.

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో.. ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ప్రజాపాలనలో పెట్టుకున్న దరఖాస్తుల ఆధారంగా అర్హులను గుర్తించేందుకు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు ఇంటింటి సర్వే చేస్తున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో కేపీహెచ్‌బీ, బాలాజీనగర్, అల్లాపూర్, మూసాపేట్, ఫతేనగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలానగర్,కూకట్‌పల్లిలో సగం, బేగంపేట్‌లో కొంత మేర ప్రజలు ఉన్నారు. మొత్తం 70 వేలకు పైగా ప్రజాపానలో దరఖాస్తులు వచ్చాయి. దీంతో ఇందిరమ్మ ఇంటి కోసం సొంత జాగా ఉంటే రూ. 5 లక్షలు ఇస్తారు. కానీ దరఖాస్తు దారుల్లో 5 శాతం కూడా దీనికోసం దరఖాస్తులు పెట్టుకోలేదు. అక్కడక్కడ నోటరీ ఇంటి స్థలాలు ఉన్నా పేక మేడలు నిర్మించుకొని అద్దెకు ఇచ్చుకుంటే దానిమీదనే ఆధారపడి జీవించొచ్చు అనే ఆలోచనలో ఉన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాజీవ్ గృహకల్ప, జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం ఇళ్ల మాదిరిగానే నిర్మించాల్సిన అవసరం ఉంది. ఇలా చేస్తే కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు సొంత ఇంటి కలను నెరవేర్చినవారు అవుతారు. ప్రస్తుతం ఇంటింటి సర్వే ఎలా ఉన్నా ఇందిరమ్మ ఇల్లు రావాలంటే మాత్రం అంత ఈజీ ఏమీ కన్పించడం లేదు. అల్లాపూర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి ప్రాంతాల్లో ఉన్న చిన్నపాటి గదులు తొలగించి నిర్మించుకునే వారికి ఆర్థికంగా చేయూతను ఇచ్చేందుకు అధికారులు కృషిచేస్తే తొలి విడతలోనే నియోజకవర్గానికి కేటాయించనున్న 4500 ఇళ్లలో కనీసం సగానికి పైగా బెనిఫిట్ పొందుతారని చెప్పొచ్చు. మీరు ఎలా అయినా కట్టుకోండి.. స్లాబ్ నిర్మించుకుంటే మాత్రం రూ.5లక్షలు ఇస్తామంటే బస్తీల్లోని ప్రజలు ముందుకొచ్చే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో ఆర్థిక పరిస్థితులను చూసి ప్రభుత్వం ఇళ్లు కేటాయిస్తే మాత్రం ఎంతో మంది పేదలకు ప్రయోజనం చేకూరనుంది.

ఇందిరమ్మ కమిటీలే కీలకమా ?

రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా.. కూకట్‌పల్లి నియోజకవర్గంలో మాత్రం ఆ పార్టీకి ఒక్క ప్రజాప్రతినిధి కూడా లేరు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బీఆర్‌ఎస్ పార్టీలో చాలా చురుగ్గా పాల్గొంటున్నారు. మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ బీజేపీ మినహాయిస్తే మిగతా కార్పొరేటర్లు అందరూ బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన వారే. ఇందిరమ్మ కమిటీలు అంటేనే అధికార పార్టీ కనుసన్నల్లో ఏర్పాటు అయ్యేవి. మరి ఎన్నో ఆశలు పెట్టుకున్న పేదలకు సొంత ఇంటి కల సాకారం అయ్యేది ఎలా? అధికార పార్టీని కాదని ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు సూచించిన వారికి ఇస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీలో ప్రతి డివిజన్‌లో రెండు, మూడు గ్రూపులు ఉన్నాయి. అందరూఅర్హులే అయినప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల జాబితాను ప్రభుత్వానికి ఎలా పంపిస్తారో చూడాలి.



బాలాజీనగర్ డివిజన్‌లో ఇంటింటి సర్వే చేస్తున్న జీహెచ్‌ఎంసీ ఉద్యోగి (ఫైల్)

రేషన్‌కార్డు పరిగణలోకి తీసుకుంటే ఎలా ?

తెలంగాణలో 2016 తర్వాత రేషన్‌కార్డులు గత ప్రభుత్వం మంజూరు చేయలేదు. దీంతో ఎంతోమంది అర్హులు ఉన్నా ఇప్పటికీ ఒక్కటంటే ఒక్క కార్డు ఇవ్వలేదు. దీంతో ప్రజాపాలనలో రేషన్‌కార్డు ఉన్న వారికే పథకాలు అనడంతో రేవంత్‌రెడ్డి సర్కార్‌పై పేదలు పెట్టుకున్న నమ్మకం సన్నగిల్లుతోంది. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులోనైనా రేషన్‌కార్డును పరిగణలోకి తీసుకోకుండా ఆర్థిక అసమానతలను పరిగణలోకి తీసుకొని దరఖాస్తు పెట్టుకున్న వారి జాబితాను ప్రభుత్వానికి అందజేసి, ఇల్లు కేటాయిస్తే సర్కారు ఇంటిపై పెట్టుకున్న నమ్మకం సాకారం అవుతుంది. గత ఎనిమిది సంవత్సరాల్లో పెళ్లిళ్లు చేయడంతో కొత్త కుటుంబాలు ఏర్పడ్డాయి.

చాలా మంది ఒకటే ఇంట్లో ఉంటున్నా సర్కారి ఇంటి కోసం మాత్రం అన్నీ కుటుంబాలు వేర్వుగా దరఖాస్తు పెట్టుకున్నారు. వీరందరినీ పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.23, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.28, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.30, గోబి పువ్వు రూ.20, దొండకాయ రూ.40, చిక్కుడుకాయ రూ.45, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.45, ఆలుగడ్డ రూ.25, కీర రూ.13, దోసకాయ రూ.15, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.16, కంద రూ.60, ఉల్లి పొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.34, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.12-16, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.100 పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు శనివారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.





అల్విన్‌కాలనీ పార్టీ కార్యాలయంలోమన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



వివేకానందనగర్‌లో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మన్మోహన్‌సింగ్‌కు నివాళి

హైదర్‌నగర్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): దేశప్రధానిగా ఆర్థికమంత్రిగా, ఆర్‌బీఐ గవర్నర్‌గా ఎన్నో కీలక పదవుల్లో విశిష్టమైన సేవలు అందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతిచెందడంతో దేశానికి తీరని లోటని పలువురు నాయకులు కొనియాడారు. ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ తన కార్యాలయంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానందనగర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాషిపాక యాదగిరి ఆధ్వర్యంలో నాయకులు మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్‌రెడ్డి, సీహెచ్ భాస్కర్, షౌకత్ అలీమున్నా, మల్లేష్, పరుశురాములు, రమేష్, చంద్రయ్య, చిన్న హనుమంతు, మల్లేశ్, రాజు, వెంకట్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

● **కేపీహెచ్‌బీకాలనీ:** కేపీహెచ్‌బీలో టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, రేవంత్‌రెడ్డి సైన్యం వ్యవస్థాపక అధ్యక్షుడు పీఆర్ నాయుడు ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్‌కు నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు నివాళులర్పించారు. మూసాపేట్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ చున్నూ పాషా ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో కూడా మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించారు.



కేపీహెచ్‌బీలో మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పిస్తున్న టీపీసీసీ కార్యదర్శి గాలిబాలాజీ, పీఆర్ నాయుడు తదితరులు



మూసాపేట్‌లో మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ చున్నూ పాషా తదితరులు

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

హైదర్‌నగర్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పోలింగ్ బూత్ స్థాయి నుంచి బీజేపీని మరింత బలోపేతానికి నేతలు పనిచేయాలని ఆ పార్టీ కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు అన్నారు. శుక్రవారం శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ పోలింగ్ బూత్ కమిటీల సమావేశంలో మేడ్చల్ అర్బన్‌జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, కార్యవర్గ సభ్యులు సూర్యరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇప్పటి వరకు పూర్తిచేసిన సభ్యత్వ నమోదు, పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ అధ్యక్షుడు వారిపూర్తి కమిటీల నియామక వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆశించిన స్థాయిలో పార్టీ సభ్యత్వాలు నమోదు కావడం సంతోషంగా ఉందన్నారు. అంద రూ కలిసి కట్టుగా పార్టీ బలోపేతం పాటు ప్రజా సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సూర్యప్రకాశ్, శ్రీధర్‌రావు, భగవంత్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, రాము, గోపి, అనిల్, సంతోష్, శేఖర్, సూరిబాబు, ప్రేమ్‌కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుపై సమగ్ర చర్చ



బీజేపీ అల్లాపూర్ వెంకటరామ్‌ను పుష్పగుచ్ఛంతో అభినందిస్తున్న నార్త్ సెల్ ప్రతినిధి పూజారాం లోధ

అల్లాపూర్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అల్లాపూర్‌లో అనుసరించాల్సిన కార్యాచరణను రచించేందుకు శుక్రవారం ఆ పార్టీ నేతలు కైతలాపూర్‌లో సమావేశమయ్యారు. కూకట్‌పల్లి నియోజకవర్గం, మేడ్చల్ మల్కాజ్‌గిరి(అర్బన్) జిల్లా నార్త్ ఇండియా సెల్ కన్వీనర్ ఆధ్వర్యంలో జరిగిని ఈ సమన్వయ సమావేశంలో అల్లాపూర్ డివిజన్, మూసాపేట్ డివజన్ల పరిధుల్లోని సాధారణ సభ్యత్వం, క్రియాశీల సభ్యత్వం, సమస్యల పరిష్కారంపై చర్చలు జరిపినట్టు నేత వెంకటరాం తెలిపారు. కార్యక్రమానికి కమిటీ సభ్యులు మనోజ్, రవికుమార్ యాదవ్, ఇదాన రామ్, కిరాత్ కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

హైదరాబాద్ సిటీ, డిసెంబర్ 27(ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు కూకట్‌పల్లిలో శుక్రవారం అరెస్టు చేశారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం ప్రాంతానికి చెందిన మూడు సంతోష్ తర చూ ఖమ్మం నుంచి గంజాయి తీసుకొచ్చి రమేష్ బాబుకి ఇచ్చి అమ్మకాలు జరిపిస్తుంటాడు. శుక్రవారం ఖమ్మం నుంచి తీసుకొచ్చిన గంజాయిని రమేష్ బాబుకు ఇస్తున్న సమయంలో ఎస్‌టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. గంజాయి తీసుకొచ్చిన మూడు సంతోష్ పారిపోయాడు. నిందితు డి నుంచి 1.1కేజీల గంజాయితో పాటు ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న వారిని పట్టుకున్న వారిలో సీఐ నాగరాజుతో పాటు ఎస్‌ఐ జ్యోతి, హెడ్ కానిస్టేబుల్ అలీమ్, కానిస్టేబుళ్లు శశికిరణ్ కార్తీక్ ఉన్నారు. గంజాయి పట్టుకున్న ఎస్‌టీఎఫ్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి, ఎస్‌టీఎఫ్ డీఎస్పీ తిరుపతి యాదవ్ అభినందించారు.

భార్యకు ఫోన్ చేసి బలవన్మరణం

- ఈ నెల 18న భువనగిరిలో ఘటన
- చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి

భువనగిరి టౌన్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరిలోని ఎస్వీ లాడ్జిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పట్టణ ఎస్‌ఐ కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా రాయపల్లి మండలం కొండూరు గ్రామానికి చెందిన కర్రె రాజిరెడ్డి(45) ఉపాధి నిమిత్తం కుటుంబంతో కలిసి కొద్దికాలంగా హైదరాబాద్ బోయినిపల్లి ఉమానగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఈ నెల 16న ఇంటి నుంచి బయటకు వెళ్లిన రాజిరెడ్డి మరుసటి రోజు వరకు ఇంటికి వెళ్లకపోవడంతో భార్య కర్రె సరళ బోయినిపల్లి పోలీస్‌స్టేషన్‌లో 17వ తేదీన ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈక్రమంలో ఈ నెల 18వ తేదీన తెల్లవారుజామున 2 గంటలకు రాజిరెడ్డి భార్యకు ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ వెంట తెచ్చుకున్న క్రిమి సంహారక మందును తాగుతూ వీడియో కాల్ చేసి అడ్రస్ చెప్పాడు. దీంతో ఆమె ఏడుస్తూ అడ్రస్ చెప్పాలని ప్రాధేయపడగా భువనగిరి ఎస్వీ లాడ్జి లొకేషన్‌ను షేర్ చేశాడు. ఆమె సమాచారంతో భువనగిరి పట్టణ పోలీసులు ఎస్వీ లాడ్జికి చేరుకొని జిల్లాఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య సరళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ భీమలింగప్ప ఓ ప్రకటనలో తెలిపారు. వివేక్‌నగర్ మెయిన్‌రోడ్డు, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్, శివాలయం టెంపుల్, వివేక్‌నగర్ రోడ్డు నంబర్ 1, 2, 3, ఓమ్నీ హాస్పిటల్, బాలాజీనగర్ దర్గా, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కూకట్‌పల్లి డీమార్ట్, చెన్నై సిల్క్స్, రాఘవేంద్ర కాలనీ, హబీబ్‌నగర్, హిమామి అపార్ట్‌మెంట్, ఆంజనేయనగర్, శక్తినగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

తాగునీటిపై ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

● **జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి**

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో ఈడీ మయాంక్ మిట్టల్, ఓఅండ్‌ఎం అధికారులతో ఎంసీసీ (మెట్రో కస్టమర్ కేర్) ఫిర్యాదులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అధికారులు సొంతంగా ప్రణాళికలు వేసుకుని ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. తాగునీటి సరఫరా, కలుషిత నీటి సమస్యలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, మ్యాన్‌హోళ్లు పొంగితే వెంటనే పూడిక తీయాలని సూచించారు.

ట్యాంకర్ల సరఫరాపై ఈడీ సమీక్ష

జలమండలి నీటి ట్యాంకర్ల బుకింగ్, సరఫరా తీరుపై ఈడీ మయాంక్ మిట్టల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ట్యాంకర్ల బుకింగ్, సరఫరా, వెయిటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్యాంకర్లు బుక్ చేసుకున్న వారికి వీలైనంత త్వరగా సరఫరా అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. రెసిడెన్షియల్ అవసరాలకు ట్యాంకర్లు బుక్ చేసుకునే వారికి సరఫరాలో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు.

ఆలయాల భద్రతకు సీసీ కెమెరాలు అవసరం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): ఆలయాల భద్రత కోసం సీసీ కెమెరాలను అమర్చుకునేందుకు కాలనీ వాసులు ముందుకు రావాలని బాలానగర్ సీఐ నర్సింహ రాజు అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గిరినగర్, పోచమ్మ, మహంకాళమ్మ దేవాలయాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. కాలనీ వాసులకు ఆయన జరుగుతున్న నేరాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సరిత, కాలనీవాసులు యాదగిరి, సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటు హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మురళీధర్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

– చందానగర్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి)


నల్లగండ్లలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్


మసీద్‌బండలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్, నాయకులు


చందానగర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎన్‌ఎస్‌యూఐ నాయకులు


ఆల్విన్‌కాలనీ పార్టీ కార్యాలయంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

మన్మోహన్ సింగ్‌కు నివాళి

హైదర్‌నగర్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): దేశప్రధానిగా ఆర్థికమంత్రిగా, ఆర్‌బీఐ గవర్నర్‌గా ఎన్నో కీలక పదవుల్లో విశిష్టమైన సేవలు అందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతిచెందడంతో దేశానికి తీరని లోటని పలువురు నాయకులు కొనియాడారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ తన కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానందనగర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాషిపాక యాదగిరి ఆధ్వర్యంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మన్మోహన్‌సింగ్ మరణంతో దేశం ఓ గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసిన మహానుభావుని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, సిహెచ్ భాస్కర్, షౌకత్‌అలీ మున్నా, మల్లేశ్, పరుశురాములు, రమేష్, చంద్ర య్య, చిన్న హనుమంతు, మల్లేశ్, రాజు, వెంకట్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్: నల్లగండ్లలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, మసీద్‌బండలో శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

చందానగర్: మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటని చందానగర్ డివిజన్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు దాసరి మురళీ అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు తాతాజీ, సాయి, హరీష్, మహేష్, స్థానికులు పాల్గొన్నారు.


వివేకానందనగర్‌లో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు భరత్‌కుమార్, సీనియర్ నాయకులు
- రాయదుర్గం, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి)

భార్యకు ఫోన్ చేసి బలవన్మరణం

- ఈ నెల 18న భువనగిరిలో ఘటన
- చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి

భువనగిరి టౌన్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరిలోని ఎస్వీ లాడ్జిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పట్టణ ఎస్ఐ కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా రాయపల్లి మండలం కొండూరు గ్రామానికి చెందిన కర్రె రాజిరెడ్డి(45) ఉపాధి నిమిత్తం కుటుంబంతో కలిసి కొద్దికాలంగా హైదరాబాద్ బోయినిపల్లి ఉమానగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఈ నెల 16వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన రాజిరెడ్డి మరుసటి రోజు వరకు ఇంటికి వెళ్లకపోవడంతో భార్య కర్రె సరళ బోయినిపల్లి పోలీస్‌స్టేషన్‌లో 17వ తేదీన ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఈ నెల 18వ తేదీన తెల్లవారుజామున 2 గంటలకు రాజిరెడ్డి భార్యకు ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ వెంట తెచ్చుకున్న క్రిమి సంహారక మందును తాగుతూ వీడియో కాల్ చేసి అడ్రస్ చెప్పాడు. దీంతో ఆమె ఏడుస్తూ అడ్రస్ చెప్పాలని ప్రాధేయపడగా భువనగిరి ఎస్వీ లాడ్జి లొకేషన్‌ను షేర్ చేశాడు. ఆమె ఇచ్చిన సమాచారంతో భువనగిరి పట్టణ పోలీసులు ఎస్వీ లాడ్జికి చేరుకొని జిల్లా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య సరళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

హైదరాబాద్ సిటీ, డిసెంబర్ 27(ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు కూకట్‌పల్లిలో శుక్రవారం అరెస్టు చేశారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం ప్రాంతానికి చెందిన మూడు సంతోష్ తరచూ ఖమ్మం నుంచి గంజాయి తీసుకొచ్చి రమేష్ బాబుకి ఇచ్చి అమ్మకాలు జరిపిస్తుంటాడు. శుక్రవారం సైతం ఖమ్మం నుంచి తీసుకొచ్చిన గంజాయిని రమేష్ బాబుకు ఇస్తున్న సమయంలో ఎస్‌టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. గంజాయి తీసుకొచ్చిన మూడు సంతోష్ పారిపోయాడు. నిందితుడి నుంచి 1.1 కేజీల గంజాయితో పాటు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న వారిని పట్టుకున్న వారిలో సీఐ నాగరాజుతో పాటు ఎస్ఐ జ్యోతి, హెడ్ కానిస్టేబుల్ అలీమ్, కానిస్టేబుళ్లు శశికిరణ్ కార్తీక్ ఉన్నారు. గంజాయి పట్టుకున్న ఎస్‌టీఎఫ్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి, ఎస్‌టీఎఫ్ డీఎస్పీ తిరుపతియాదవ్ అభినందించారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి


కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

హైదర్‌నగర్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పోలింగ్ బూత్ స్థాయి నుంచి బీజేపీని మరింత బలోపేతానికి నేతలు పనిచేయాలని ఆ పార్టీ కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు అన్నారు. శుక్రవారం శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ పోలింగ్ బూత్ కమిటీల సమావేశంలో మేడ్చల్ అర్బన్‌జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, కార్యవర్గ సభ్యులు సూర్యరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇప్పటి వరకు పూర్తిచేసిన సభ్యత్వ నమోదు, పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ అధ్యక్షుడు వారి పూర్తి కమిటీల నియామక వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆశించిన స్థాయిలో పార్టీ సభ్యత్వాలు నమోదు కావడం సంతోషంగా ఉందన్నారు. అందరూ కలిసి కట్టుగా పార్టీ బలోపేతం పాటు ప్రజా సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సూర్యప్రకాశ్, శ్రీధర్‌రావు, భగవంత్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, రాము, గోపి, అనిల్, సంతోష్, శేఖర్, సూరిబాబు, ప్రేమ్‌కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుపై సమగ్ర చర్చ


బీజేపీ అల్లాపూర్ వెంకటరామ్‌ను పుష్పగుచ్ఛంతో అభినందిస్తున్న నార్త్ సెల్ ప్రతినిధి పూజారాం లోధ

అల్లాపూర్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అల్లాపూర్‌లో అనుసరించాల్సిన కార్యాచరణను రచించేందుకు శుక్రవారం ఆ పార్టీ నేతలు కైతలాపూర్‌లో సమావేశమయ్యారు. కూకట్‌పల్లి నియోజకవర్గం, మేడ్చల్ మల్కాజిగిరి(అర్బన్) జిల్లా నార్త్ ఇండి యా సెల్ కన్వీనర్ ఆధ్వర్యంలో జరిగిని ఈ సమన్వయ సమావేశంలో అల్లాపూర్, మూసాపేట్ డివజన్ల పరిధుల్లోని సాధారణ సభ్యత్వం, క్రియాశీల సభ్యత్వం, సమస్యల పరిష్కారంపై చర్చలు జరిపినట్టు వెంకటరాం తెలిపారు. కమిటీ సభ్యులు మనోజ్, రవికుమార్ యాదవ్, ఇదాన రామ్, కిరాత్ కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

రోడ్డుపై మురుగు

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం కృషిచేస్తుంటే అధికారుల నిర్లక్ష్యంతో మురుగు రోడ్డుపై పరుగులు తీస్తోంది. హైటెక్‌సిటీకి కూతవేటు దూరంలో ఉన్నడ్రైనేజీ వ్యవస్థ తీరు ఇది.

చందానగర్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి):శేరిలింగంపల్లి డివిజన్ సురభికాలనీలో డ్రైనేజీ ఏరులై పారుతోంది. రోడ్డుపై మ్యాన్‌హోల్స్ నుంచి మురుగు పొంగి పొర్లడంతో స్థానికులు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సురబి కాలనీలోని వివిధ మ్యాన్‌హోల్స్ నుంచి పొంగిన నీరు పాపిరెడ్డికాలనీ నుంచి లింగంపల్లి రైల్వేబ్రిడ్జికి వెళ్లే రహదారిపై ప్రవహిస్తోంది. ఈ మార్గం ద్వారా నిత్యం వందల సంఖ్యలో రాకపోకలు కొనసాగుతున్నాయి. మురుగుతో పాటు దుర్గంధం వెదజల్లడంతో ముక్కు మూసుకొని వెళ్లాల్సివస్తోంది. రెండురోజుల నుంచి నీరు పొంగినా పట్టించుకునే నాథుడే లేరు. ఇప్పటికైనా అధికారులు సమస్యను పరిష్కరించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.


సురభికాలనీలో రోడ్డుపై పారుతున్న మురుగు

చెరువు సుందరీకరణ పనుల పరిశీలన

మియాపూర్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ గుర్నాథం చెరువు, హఫీజ్‌పేట కాయదమ్మకుంట చెరువు సుందరీకరణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుక్రవారం పరిశీలించారు. నెక్సస్ సెల్ట్ మాల్స్ కంపెనీ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరీకరణ పనులు చేస్తున్నారు. ఈ పనులను పరిశీలించిన గాంధీ పలు సూచనలు చేశారు. గుర్నాథం చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు సమాజం మధ్య భాగస్వామ్యం ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఓ శక్తి వంత ఉదాహరణగా నిలుస్తుందన్నారు. మురికికూపంగా మారిన చెరువును స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా తీర్చి ఇద్దడమే లక్ష్యంగా పనిచేస్తునమన్నారు. చెరువు చుట్టు కట్టబలపరిచి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామన్నారు. కాయదమ్మ కుంట చెరువులో మురుగునీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యూజీడీ పైప్‌లైను సరిగ్గా పనులు చేపట్టకపోవడంతో నిరుపయోగంగా దేనికీ పనికి రాకుండా పోవడంతో ఔట్‌లెట్‌లో నీరు సక్రమంగా పోవడం లేదని, ఇరిగేషన్ అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఔట్‌లెట్‌ను సరిచేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. చెరువులు అపరిశుభ్రగా పేరుకుపోయిన గుర్రపుడెక్క వలన దోమలు పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను, అనారోగ్యాలకు గురవుతున్నామని స్థానికులు తన దృష్టికి తీసుకురావడంతో గతంలో చెరువులను దత్తత తీసుకుని సొంత నిధులతో శుభ్ర చేయడం జరిగిందని గుర్తు చేశారు. చెరువులు కలుషితం, కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తిస్థాయిలో సంరక్షిస్తామని, చెరువుచుట్టుపెన్సింగ్ సైతం ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాలింగ్‌గౌతంగౌడ్, ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్‌బొట్ల, చైతన్య, నాయకులు సుదేశ్, నాగరాజు, గోపాల్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


కాయదమ్మకుంట చెరువు సుందరీకరణ పనులు పరిశీలిస్తున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.23, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.28, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.30, గోబి పువ్వు రూ.20, దొండకాయ రూ.40, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూ ట్ రూ.35, క్యాప్సికం రూ.45, ఆలుగడ్డ రూ.25, కీర రూ.13, దోసకాయ రూ.15, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.16, కంద రూ.60, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.34, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.12-16, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.100 పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు శనివారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.


అంజయ్యనగర్‌లో గతుకుల రోడ్డు

అంతర్గత రోడ్లు అధ్వానం

జీడిమెట్ల, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ పరిధిలోని జగద్గిరిగుట్ట అంజయ్యనగర్‌లో రోడ్లు అధ్వానంగా మారాయి. గుంతలు పడడంతో నడవడానికి వీలులేకుండా ఉన్నాయి. గతంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించిన కాంట్రాక్టర్ రోడ్డు మధ్యలో తవ్వివదిలేయడంతో మురికినీరంతా రోడ్డుపైనే నిలుస్తుంది. జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ సమీపంలో ఉన్న ఈ రోడ్డుపై నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నా కార్పొరేటర్, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారుల్లో ఎలాంటి చలనం లేదని స్థానికులు వాపోతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని అంజయ్యనగర్‌లో దారుణంగా మారిన రోడ్లకు మరమ్మతులు లేదా నూతన రోడ్లు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): భవానీపురం, ఫ్రెండ్స్‌కాలనీ విద్యుత్ ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు అధికారులు తెలిపారు. భవానీపురం, రెడ్డికాలనీ, వీకర్‌సెక్షన్‌కాలనీ, శంకర్‌నగర్, అర్జున్‌రెడ్డికాలనీ, శిల్పాఎన్‌క్లేవ్, ఫ్రెండ్స్‌కాలనీ, గౌతమినగర్‌లో విద్యుత్ ఉండదన్నారు. 11కేవీ మీ-సేవ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు బాలాజీనగర్, ఆర్‌బీఆర్ కాంప్లెక్స్, లేక్‌వ్యూకాలనీ, ఎస్‌ఆర్ఎస్టేట్స్, పోట్లపల్లి అపార్ట్‌మెంట్స్, వడ్డెరబస్తీలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

- **రాయదుర్గం:** పద్మశ్రీగార్డెన్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి 10.30 గంటల వరకు పద్మశ్రీగార్డెన్‌లో విద్యుత్ ఉండదన్నారు. బ్రహ్మకుమారీస్, ప్రశాంతిహిల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో 10.30 నుంచి 11గంటల వరకు ప్రశాంతిహిల్స్, జీపీఆర్ఏ, గచ్చిబౌలిలో విద్యుత్ ఉండదన్నారు. అదేవిధంగా 10 నుంచి 1 గంట వరకు జర్నలిస్టుకాలనీ, 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గౌలిదొడ్డిలో విద్యుత్ ఉండదన్నారు.

అసత్యాలను ప్రచారం చేస్తే కేసు

చందానగర్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): గ్రూపుల్లో మెస్సేజ్‌లు ఫార్వర్డ్ చేసేముందు అవి నిజమా కాదా అని తెలుసుకొని ఫార్వర్డ్ చేయాలి. లేనట్టయితే గ్రూప్ అడ్మిన్‌పై లేదా ఫార్వర్డ్ చేసిన వ్యక్తులపై చర్యలు ఉంటాయని ఇన్‌స్పెక్టర్ పాలవెల్లి తెలిపారు. మెస్సేజ్‌లు ఫార్వర్డ్ చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు



చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటు హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మురళీధర్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.
- చందానగర్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి)

తాగునీటిపై ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో ఈడీ మయాంక్ మిట్టల్, ఓఅండ్ఎం అధికారులతో ఎంసీసీ (మెట్రో కస్టమర్ కేర్) ఫిర్యాదులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అధికారులు సొంతంగా ప్రణాళికలు వేసుకుని ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. తాగునీటి సరఫరా, కలుషిత నీటి సమస్యలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, మ్యాన్‌హోళ్లు పొంగితే వెంటనే పూడిక తీయాలని సూచించారు.

ట్యాంకర్ల సరఫరాపై ఈడీ సమీక్ష

జలమండలి నీటి ట్యాంకర్ల బుకింగ్, సరఫరా తీరుపై ఈడీ మయాంక్ మిట్టల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ట్యాంకర్ల బుకింగ్, సరఫరా, వెయిటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్యాంకర్లు బుక్ చేసుకున్న వారికి వీలైనంత త్వరగా సరఫరా అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. రెసిడెన్షియల్ అవసరాలకు ట్యాంకర్లు బుక్ చేసుకునే వారికి సరఫరాలో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు.

'డబుల్' ఇళ్ల పరిశీలన


డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలిస్తున్న బీజేపీ నేత

దుండిగల్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌ను అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నియోజకవర్గంలోని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేదని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం బీజేపీ జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి, నిజాంపేట్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ నాయకులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బౌరంపేట్, గాగిల్లాపూర్, దుండిగల్-2లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలనలో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేయించలేదని, ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీ పూర్ రాజు అసమర్థత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.





చల్లటి గాలి.. చిరు జల్లులు

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శుక్రవారం పలు ప్రాంతాల్లో మంచుతో పాటు చిరు జల్లులు కురిశాయి. చలిగాలులతో కూడిన చిరు జల్లులు... వాతావరణంలో మార్పుతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కొంతమంది తడుచుకుంటూనే తమ పనుల నిమిత్తం బయటకొచ్చారు. - రాయదుర్గం, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి)



అంజయ్యనగర్‌లో గతుకుల రోడ్డు

అధ్వానంగా అంతర్గత రోడ్లు

జీడిమెట్ల, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ పరిధిలోని జగద్గిరిగుట్ట అంజయ్యనగర్‌లో రోడ్లు అధ్వానంగా మారాయి. గుంతలమయంగా మారి నడవటానికి వీలులేకుండా ఉన్నాయి. గతంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించిన కాంట్రాక్టర్ రోడ్డు మధ్యలో తవ్వివదిలేయడంతో మురికినీరంతా రోడ్డుపైనే నిలుస్తుంది. జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ సమీపంలో ఉన్న ఈ రోడ్డుపై నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నా కార్పొరేటర్, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారుల్లో ఎలాంటి చలనం లేదని స్థానికులు వాపోతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని అంజయ్యనగర్‌లో దారుణంగా మారిన రోడ్లకు మరమ్మతులు లేదా నూతన రోడ్లు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్లకు ప్యాచ్‌వర్క్ పనులు చేయండి

కుత్బుల్లాపూర్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ రోడామేస్త్రీనగర్‌లో చందు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సమీపంలో రోడ్డును తవ్వి భూగర్భ డ్రైనేజీ వేశారు. నెలలు గడుస్తున్నా డ్రైనేజీ లైన్ వేసిన ప్రాంతంలో ప్యాచ్ వర్క్ పనులు చేయడం మరిచారు. ఇరుకుగా ఉన్న గల్లీలో గతుకుల రోడ్డుతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ప్యాచ్‌వర్క్ పనులను త్వరగా పూర్తిచేసి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



రోడామేస్త్రీనగర్‌లో ప్యాచ్ వర్క్ చేయని రోడ్డు



కాలనీ సమావేశంలో మాట్లాడుతున్న సీఐ నర్సింహ రాజు

ఆలయాల భద్రతకు సీసీ కెమెరాలు అవసరం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఆలయాల భద్రత కోసం సీసీ కెమెరాలను అమర్చుకునేందుకు కాలనీ వాసులు ముందుకు రావాలని బాలానగర్ సీఐ నర్సింహ రాజు అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గిరినగర్, పోచమ్మ, మహంకాళమ్మ దేవాలయాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. కాలనీ వాసులకు ఆయన జరుగుతున్న నేరాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సరిత, కాలనీవాసులు యాదగిరి, సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

భార్యకు ఫోన్ చేసి బలవన్మరణం

- ఈ నెల 18న భువనగిరిలో ఘటన
- చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి

భువనగిరి టౌన్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరిలోని ఎస్వీ లాడ్జిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పట్టణ ఎస్‌ఐ కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ జిల్లా రాయపల్లి మండలం కొండూరు గ్రామానికి చెందిన కర్రె రాజిరెడ్డి(45) ఉపాధి నిమిత్తం కుటుంబంతో కలిసి కొద్దికాలంగా హైదరాబాద్ బోయినిపల్లి ఉమానగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఈ నెల 16వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన రాజిరెడ్డి మరుసటి రోజు వరకు ఇంటికి వెళ్లకపోవడంతో భార్య కర్రె సరళ బోయినిపల్లి పోలీస్‌స్టేషన్‌లో 17వ తేదీన ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఈ నెల 18వ తేదీన తెల్లవారుజామున 2 గంటలకు రాజిరెడ్డి భార్యకు ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ వెంట తెచ్చుకున్న క్రిమి సంహారక మందును తాగుతూ వీడియో కాల్ చేసి అడ్రస్ చెప్పాడు. దీంతో ఆమె ఏడుస్తూ అడ్రస్ చెప్పాలని ప్రాధేయపడగా భువనగిరి ఎస్వీ లాడ్జి లొకేషన్‌ను షేర్ చేశాడు. ఆమె ఇచ్చిన సమాచారంతో భువనగిరి పట్టణ పోలీసులు ఎస్వీ లాడ్జికి చేరుకొని జిల్లా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య సరళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు కూకట్‌పల్లిలో శుక్రవారం అరెస్టు చేశారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం ప్రాంతానికి చెందిన మూడు సంతోష్ అనే వ్యక్తి తరచూ ఖమ్మం నుంచి గంజాయి తీసుకొచ్చి రమేష్ బాబుకి ఇచ్చి అమ్మకాలు జరిపిస్తుంటాడు. శుక్రవారం సైతం ఖమ్మం నుంచి తీసుకొచ్చిన గంజాయిని రమేష్ బాబుకు ఇస్తున్న సమయంలో ఎస్‌టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. గంజాయి తీసుకొచ్చిన సంతోష్ పారిపోయాడు. నిందితుడి నుంచి 1.1 కేజీల గంజాయితో పాటు ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న వారిని పట్టుకున్న వారిలో సీఐ నాగరాజుతో పాటు ఎస్‌ఐ జ్యోతి, హెడ్ కానిస్టేబుల్ అలీమ్, కానిస్టేబుళ్లు శశికిరణ్ కార్తీక్ ఉన్నారు. గంజాయి పట్టుకున్న ఎస్‌టీఎఫ్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి, ఎస్‌టీఎఫ్ డీఎస్పీ తిరుపతి యాదవ్ అభినందించారు.

తాగునీటిపై ఫిర్యాదులను పరిష్కరించాలి

- జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): వాటర్‌బోర్డు దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో ఈడీ మయాంక్ మిట్టల్, ఓఅండ్‌ఎం అధికారులతో ఎంసీసీ (మెట్రో కస్టమర్ కేర్) ఫిర్యాదులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అధికారులు సొంతంగా ప్రణాళికలు వేసుకుని ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. తాగునీటి సరఫరా, కలుషిత నీటి సమస్యలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, మ్యాన్‌హోళ్లు పొంగితే వెంటనే పూడిక తీయాలని సూచించారు.

ట్యాంకర్ల సరఫరాపై ఈడీ సమీక్ష

జలమండలి నీటి ట్యాంకర్ల బుకింగ్, సరఫరా తీరుపై ఈడీ మయాంక్ మిట్టల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ట్యాంకర్ల బుకింగ్, సరఫరా, వెయిటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్యాంకర్లు బుక్ చేసుకున్న వారికి వీలైనంత త్వరగా సరఫరా అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. రెసిడెన్షియల్ అవసరాలకు ట్యాంకర్లు బుక్ చేసుకునేవారికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

మహిళ అదృశ్యం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైంది. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... దూలపల్లి, ప్రశాంతినగర్‌లో నివాసం ఉంటున్న సునీతాదేవి (23) ఈ నెల 21న సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు తెలిసిన వారు, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు శుక్రవారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కొలన్ హన్మంత్ రెడ్డి, తదితరులు



మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సాంటిరెడ్డి పున్నారెడ్డి, తదితరులు



మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్మిక నాయకులు చింతల నాగరాజు తదితరులు

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్‌సింగ్ అకాల మరణానికి పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నివాళులర్పించారు. నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీ, జంటసర్కిళ్లు కుత్బుల్లాపూర్, గాజులరామారం ప్రాంతాల్లో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పలువురు కాంగ్రెస్, కార్మిక నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు.

కుత్బుల్లాపూర్‌జోన్ బృందం, ఆంధ్రజ్యోతి



గాంధీనగర్‌లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షులు కెఎం ప్రతాప్



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



దుండిగల్, గండిమైసమ్మ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు

షాపూర్‌నగర్.. ట్రా 'ఫికర్'

- రోడ్డు దాటేందుకు అవస్థలు
- బస్‌డిపో వద్ద పనిచేయని సిగ్నల్స్

షాపూర్‌నగర్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ ప్రధాన రహదారిలోని వివిధ కూడళ్లలో ఉదయం సాయంత్రం ట్రాఫిక్‌తో గంటలకొద్ది వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడింది. బాలనగర్, నర్సాపూర్ ప్రధాన రహదారిలోని షాపూర్‌నగర్ ప్రాంతంలో షాపూర్‌నగర్ గాజులరామారం చౌరస్తా, షాపూర్‌నగర్, జీడిమెట్ల బస్సు డిపో చౌరస్తా, సూరారం చౌరస్తాలలో నిత్యం ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. గాజులరామారం చౌరస్తాలో రోడ్డు ఇరువైపుల విస్తరణ చేపట్టారు. దీనికితోడు పాదచారులు రోడ్డుదాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని సైతం నిర్మించారు. బిడ్జిని పూర్తిచేసి ఎమ్మెల్యే ప్రారంభం చేసినా ఇప్పటివరకు ఈబిడ్జి ప్రజలకు అందుబాటులోకి రాలేదు. దీంతో స్థానికులు, పాదచారులకు అది కలగానే మిగిలిపోయిందని పలువు ఆరోపిస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలతో పలువురు ప్రమాదాల భారిన పడుతున్నారు. ఈ చౌరస్తావద్ద నెలకు ఒక ప్రమాదం జరగడం సర్వసాధారణం అయింది. ట్రాఫిక్‌ను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవడంలో అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది విఫలం అయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

అలంకారప్రాయంగా ట్రాఫిక్ సిగ్నల్స్

ఈ రహదారిలోని జీడిమెట్ల డిపో, మల్లారెడ్డి ఆస్పత్రి, దూలపల్లి వెళ్లే కమాన్‌వద్ద ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేయకపోవడం లేదు. ట్రాఫిక్ సిబ్బందికూడ లేకపోవడంతో గంటల తరబడి ట్రాఫిక్ జాం అవుతుందని పలువురు అంటున్నారు. ఉన్న సిగ్నల్స్ పనిచేయకపోవడం, కొత్తవి రద్దీగా ఉండే కూడళ్లలో సిగ్నల్స్ ఏర్పాటు చేయకపోవడం కూడ ట్రాఫిక్ జాంకు మరోకారణం అని పలువురు ఆరోపిస్తున్నారు.



గాజులరామారం చౌరస్తాలో ట్రాఫిక్ జాంతో కదలని వాహనాలు

ట్రాఫిక్‌ను అదుపుచేయడంలో విఫలం



పెరిగిన వాహనాల రద్దీని అదుపుచేయడంలో అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది విఫలం అవుతున్నారు. పరిశ్రమలకు కార్మికులను తీసుకెళ్లే బస్సులు, ఆఫీసులకు వెళ్లేవారితో ఈ రోడ్డులో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో ఎక్కువగా రద్దీ ఉంటుంది. ట్రాఫిక్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేసేలా, రద్దీగా ఉండే కూడళ్లలో సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి. రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి.

- కీలుకానీ లక్ష్మణ్, సీపీఎం మండల కార్యదర్శి



డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలిస్తున్న ఆకుల సతీష్

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలన

దుండిగల్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌ను అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నియోజకవర్గంలోని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేదని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం బీజేపీ జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి, నిజాంపేట్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ నాయకులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బౌరంపేట్, గాగిల్లాపూర్, దుండిగల్-2లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలనలో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేయించలేదని, ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అసమర్థత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చందూ, ఈశ్వర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, పాండు, రాజు, రోజాలు పాల్గొన్నారు.





వీబీపీనగర్‌లో పారుతున్న మురుగునీరు

వీబీపీనగర్‌లో పారిశుధ్య సమస్య

కుత్బుల్లాపూర్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలోని వల్లాభాయిపటేల్‌నగర్‌లో పారిశుధ్య సమస్య తీవ్రంగా మారింది. ఏ వీధిలో చూసినా మురుగునీరు, చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. బలహీనవర్గాల ప్రజలు అధికంగా నివసించే ఈ కాలనీలో పారిశుధ్య సమస్య జఠిలంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దోమలు వృద్ధిచెంది సాయంత్రం సమయంలో విజృంభిస్తున్నాయి. వీబీపీనగర్ నుంచి శ్రీరాంనగర్ గడ్డ వైపు వెళ్లే రోడ్డులో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఎన్నిసార్లు మురుగు, చెత్త లేకుండా చేయాలని పారిశుధ్య సిబ్బందికి తెలిపినా పెడచెవిన పెడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పారిశుధ్య సమస్యను పరిష్కరిచాలని కోరుతున్నారు.

అప్పులబాధ తాళలేక ఆత్మహత్య

బోయిన్‌పల్లి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): అప్పులబాధ తాళలేక ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బోయిన్‌పల్లి ఎస్‌ఐ నాగేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం... వనపర్తి జిల్లా మహబూబాబాద్ కదిరాపాడు గ్రామానికి చెందిన ముదావత్ నర్సింహ(41) తన భార్య శ్యామలమ్మతో కలిసి బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి ఓల్డ్ బోయిన్‌పల్లిలో నివాసం ఉంటూ అక్కడే అరేబియన్ బేకరీ వద్ద కొబ్బరి బొండాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం ఓ బ్యాంకులో సుమారు రూ.4 లక్షల లోన్ తీసుకున్నారు. బ్యాంకులో సకాలంలో లోన్ చెల్లించలేకపోవడంతో బ్యాంకు సిబ్బంది నుంచి లోన్ కట్టాలని ఒత్తిళ్లు రావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన అతడు ఇంట్లో ఎవరులేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

చెరువు సుందరీకరణ పనుల పరిశీలన

మియాపూర్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ గుర్నాథం చెరువు, హఫీజ్‌పేట కాయదమ్మకుంట చెరువు సుందరీకరణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శుక్రవారం పరిశీలించారు. నెక్సాస్ సెల్ట్ మాల్స్ కంపెనీ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరీకరణ పనులు చేస్తున్నారు. ఈ పనులను పరిశీలించిన గాంధీ పలు సూచనలు చేశారు. గుర్నాథం చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు సమాజం మధ్య భాగస్వామ్యం ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఓ శక్తి వంత ఉదాహరణగా నిలుస్తుందన్నారు. మురికికూపంగా మారిన చెరువును స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా తీర్చి ఇద్దడ మే లక్ష్యంగా పనిచేస్తునమన్నారు. చెరువు చు ట్టు కట్టబలపరిచి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామన్నారు. కాయదమ్మకుంట చెరువులో ము రుగునీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యూజీడీ పైప్‌లైను సరిగ్గా పనులు చేపట్టకపోవడంతో నిరుపయోగంగా దేనికీ పనికి రాకుండా పోవడంతో ఔట్‌లెట్‌లో నీరు సక్రమంగా పోవడం లేదని, ఇరిగేషన్ అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఔట్‌లెట్‌ను సరిచేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. చెరువులు అపరిశుభ్రగా పేరుకుపోయిన గుర్రపు డెక్క వల న దోమలు పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందుల ను, అనారోగ్యాలకు గురవుతున్నామని స్థానికులు తన దృష్టికి తీసుకురావడంతో గతంలో చెరువులను దత్తత తీసుకుని సొంత నిధులతో శుభ్ర చేయడం జరిగిందని గుర్తు చేశారు. చెరువులు కలుషితం, కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తిస్థాయిలో సంరక్షిస్తామని, చెరువుచుట్టుపెన్సింగ్ సైతం ఏర్పా టు చేసి వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాలింగ్‌గౌతంగౌడ్, ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్‌బొట్ల, చైతన్య, నాయకులు సుదేశ్, నాగరాజు, గోపాల్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



కాయదమ్మకుంట చెరువు సుందరీకరణ పనులు పరిశీలిస్తున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్

'పట్ట'నంత నిర్లక్ష్యం!

- సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల పడిగాపులు
- ఇంకా స్నాతకోత్సవం నోటిఫికేషన్ ఇవ్వని వర్సిటీ ఉన్నతాధికారులు
- గడువు తీరిన ప్రొవిజనల్ సర్టిఫికెట్లతో ఇబ్బందులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ నుంచి యూజీ, పీజీ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు తమ డిగ్రీ పట్టాల కోసం గగ్గోలు పెడుతున్నారు. వర్సిటీ పరిధిలో అనుబంధ, అఫిలియేటెడ్ కళాశాలల నుంచి సుమారు లక్ష మంది విద్యార్థులు ప్రతియేటా బీటెక్, ఎంటెక్, ఎంఎస్సీ, ఎంబీఏ కోర్సులు పూర్తి చేస్తున్నారు. ఈ ఏడాది మే/జూన్ నెలల్లో పరీక్షలు పాసైన వారికి మార్కుల జాబితాతో పాటు ప్రొవిజనల్ సర్టిఫికెట్ల(పీసీ)ను జారీచేశారు. పీసీలు అందుకున్న విద్యార్థులకు ఆరు నెలల్లోగా స్నాతకోత్సవం నిర్వహించి ఒరిజినల్ డిగ్రీలను ప్రదానం చేయాల్సి ఉంటుంది. వాస్తవానికి యూనివర్సిటీ జారీచేసిన ప్రొవిజనల్ సర్టిఫికెట్(పీసీ) ఆరు నెలల పాటు చెల్లుబాటు అవుతుంది. నవంబరుతో గడువు ముగియడంతో వివిధ ప్రైవేటు, కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఆయా సంస్థలు ఉద్యోగాల్లోకి తీసుకునే ముందు అభ్యర్థుల ఒరిజినల్ డిగ్రీ(ఓడీ)ల కోసం పట్టుపడుతున్నాయి. అలాగే, విదేశాల్లో ఉన్నత చదువులు, ఉద్యోగాలకు వెళ్లే అభ్యర్థులు, ఈ ఏడాది పీహెచ్‌డీ పూర్తి చేసిన అభ్యర్థులు సైతం తమ ఒరిజినల్ డిగ్రీ చేతికి ఎప్పుడు అందుతుందా అని ఎదురు చూస్తున్నారు.


నోటిఫికేషన్ ఇవ్వకుండా నిలువుదోపిడీ..

యూజీ, పీజీ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు డిగ్రీల ప్రదానం నిమిత్తం స్నాతకోత్సవం నిర్వహించాల్సి ఉంటుంది. గత జనవరి 5న జేఎన్‌టీయూ స్నాతకోత్సవం నిర్వహించగా, విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు వీలు కల్పిస్తూ గతేడాది డిసెంబరులోనే నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ ఏడాది డిసెంబరు నెల మరో రెండ్రోజుల్లో ముగుస్తున్నా, రానున్న జనవరిలో నిర్వహించాల్సిన స్నాతకోత్సవం నోటిఫికేషన్‌ను జేఎన్‌టీయూ అధికారులు జారీ చేయలేదు. నోటిఫికేషన్ జారీచేసి ఉంటే.. విద్యార్థులు తమ ఓడీకి దర ఖాస్తు చేసుకొని కేవలం రూ.600లు చెల్లిస్తే సరిపోతుంది. అలాకానీ పక్షంలో ప్రి-కాన్వకేషన్ పేరుతో ఓడీ కోసం అభ్యర్థులు రూ.3,500 చెల్లించాల్సి ఉంటుంది. దీంతో స్నాతకోత్సవం నోటిఫికేషన్ జారీ చేయకుండా వర్సిటీ ఉన్నతాధికారులు విద్యార్థులను నిలువుదోపిడి చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఏడాది యూజీ కోర్సులు పూర్తి చేసిన వారు సుమారు 88,000 మంది ఉండగా, 11,000 మంది పీజీ కోర్సులు పూర్తి చేశారు. డాక్టర్ ఆఫ్ ఫార్మసీ(ఫార్మా-డి), డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పీహెచ్‌డీ) పూర్తి చేసిన వారు కలిపితే మరో 1,000 మందికి పైగా ఉండొచ్చని తెలుస్తోంది. మొత్తంగా సుమారు లక్ష మంది విద్యార్థులు ఎదురుచూస్తున్న స్నాతకోత్సవం కోసం నోటిఫికేషన్ జారీచేయకపోవడం విడ్డూరంగా ఉందని, కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇన్‌చార్జి వీసీ అయినా ఈ విషయమై దృష్టి సారించాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.



జేఎన్‌టీయూ పరిపాలనా భవనం

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

హైదర్‌నగర్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పోలింగ్ బూత్ స్థాయి నుంచి బీజేపీని మరింత బలోపేతానికి నేతలు పనిచేయాలని ఆ పార్టీ కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు అన్నారు. శుక్రవారం శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ పోలింగ్ బూత్ కమిటీల సమావేశంలో మేడ్చల్ అర్బన్‌జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, కార్యవర్గ సభ్యులు సూర్యరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇప్పటి వరకు పూర్తిచేసిన సభ్యత్వ నమోదు, పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ అధ్యక్షుడు వారిపూర్తి కమిటీల నియామక వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆశించిన స్థాయిలో పార్టీ సభ్యత్వాలు నమోదు కావడం సంతోషంగా ఉందన్నారు. అంద రూ కలిసి కట్టుగా పార్టీ బలోపేతం పాటు ప్రజా సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సూర్యప్రకాశ్, శ్రీధర్‌రావు, భగవంత్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, రాము, గోపి, అనిల్, సంతోష్, శేఖర్, సూరిబాబు, ప్రేమ్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.